# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

REACHING NATIONS

India's National Spiritual Newspaper

₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXVIII | NOVEMBER 2023 | NO. 12


**పరిశుద్ధ గ్రంథము**
**దయతో ఈ వాక్యభాగమును**
**కంఠస్థము చేయండి**
**దేవుని స్తుతించుడి!**

కీర్తనలు 138 : 1-8

1. నేను నా పూర్ణ హృదయముతో నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను దేవతల యెదుట నిన్ను కీర్తించెదను.
2. నీ పరిశుద్ధాలయముతట్టు నేను నమస్కారము చేయుచున్నాను నీ నామమంతటికంటె నీవిచ్చిన వాక్యమును నీవు గొప్ప చేసి-యున్నావు. నీ కృపాసత్యములనుబట్టి నీ నామమునకు కృతజ్ఞతాస్తుతులు నేను చెల్లించెదను.
3. నేను మొఱ్ఱపెట్టిన దినమున నీవు నాకు ఉత్తరమిచ్చితివి. నా ప్రాణములో త్రాణ పుట్టించి నన్ను ధైర్యపరచితివి.
4. యెహోవా, భూరాజులందరు నీవు సెలవిచ్చిన మాటలు విని నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించెదరు.
5. యెహోవా మహా ప్రభావముగలవాడని వారు యెహోవా మార్గములను గూర్చి గానము చేసెదరు.
6. యెహోవా మహోన్నతుడైనను ఆయన దీనులను లక్ష్యపెట్టును ఆయన దూరమునుండి గర్విష్ఠులను బాగుగా ఎరుగును.
7. నేను ఆపదలలో చిక్కుబడి యున్నను నీవు నన్ను బ్రదికించెదవు నా శత్రువుల కోపము నుండి నన్ను రక్షించుటకై నీవు నీ చేయి చాపెదవు నీ కుడిచేయి నన్ను రక్షించును.
8. యెహోవా, నా పక్షమున కార్యము సఫలముచేయును. యెహోవా, నీ కృప నిరంతరముండును నీ చేతికార్యములను విడిచిపెట్టకుము.

# మీ యుద్ధభూమిని గుర్తించుము

RECOGNIZE YOUR BATTLE FIELD!


రెవరెండ్ ఏంజెలిన్ సెల్వకుమారి




ఇటీవల నేను కొంతకాలము చూడకుండిన నా స్నేహితులలో ఒకరిని నా కుటుంబముతో కలసి దర్శించుటకు నేను వెళ్లాను. ఈ దర్శన విషయమై నేను ఎంతగానో ఉత్సాహపరచబడ్డాను. ఏదిఏమైనా, నూతన దారులు మరియు మలుపులన్నిటితో, నేను దిశలకొరకు గూగుల్ మ్యాప్‌లమీద ఆధారపడుటకు నిర్ణయించుకొని ఉంటిని. ఆశ్చర్యకరముగా నేను దారి తప్పి ముగించాను. గూగుల్ మ్యాప్స్‌లమీద గౌరవముతో నేను ఖచ్చితముగా చెప్పవలసినదేమనగా, అది నన్ను ఉత్తమ దారిలోనే నడిపించుచుటకు ప్రయత్నించుచుండెను, గాని నిజమైన దారియే సరియైనదికాదు. సర్కిల్స్‌యందు నేను వెళ్లుచున్నట్లు నాకుగా నేను కనుగొన్నాను మరియు ఆలస్యము అవుచున్న కారణముచేత, నేను ఓపికను కోల్పోవడము ప్రారంభించాను.

మీలో అనేకులు ఇటువంటి అనుభవమును కలిగియుంటారని నేను విశ్వసించుచున్నాను. ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర వేచియున్నప్పుడు, ముందుకు వెళ్లాలా లేక గూగుల్ సూచనల ప్రకారముగా టర్న్ తీసుకోవాలో తెలియని అనిశ్చయత ఏర్పరడినది, గూగుల్ సూచించిన దారి చాలా ఇరుకుగా ఉందని నేను గ్రహించాను. నేను ఇరుకు దారి ద్వార నడిపించగలనా లేదా అనే విషయములో నాకు నిశ్చయత లేకుండ ఉండెను. అయోమయ స్థితినుండి బయటకు వచ్చుటకు, సూచనలకొరకు నా ముందు బైక్ నడుపుచున్న వ్యక్తిని నేను అడుగుటకు నిర్ణయించుకున్నాను. నాకు విశ్రాంతి కలుగజేయుటకు, నేను వెళ్లుచున్న ప్రదేశములో అతడు నివసించియున్న కారణముచేత నాకు దారిని చూపిస్తాడని చెప్పాడు. అది ఎంతటి విశ్రాంతి!


తరువాయి భాగము 3వ పేజిలో





ప్రతిధ్వనించు పిలుపు

**క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!**

**పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశము !**

**5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!**

**ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు**

**ప్రతి దినము- ఉదయము 5 గంటలకు.**

**తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.**

# ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)




## *from your dearly beloved brother...*

REACHING NATIONS



### మా మిషన్ విధానము

**ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబడ్డులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.**


**HON. EDITOR-IN-CHIEF**

Rev. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.

**MANAGING EDITOR**

Pastor Alex Samson Sam, B.Th., M.Div.

**GENERAL MANAGER**

Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM., MBA.

**ADMINISTRATION**

Sis. Jesy Veena Sam
Bro. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)

**EDITORIAL BOARD**

Sis. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Sis. L. Mariya Anjalin, M.A., M.Sc., B.Ed.
Rev. Dr. K.R. Rajasekaran



**EDITOR, PUBLISHER & PRINTER**

Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858 95661 31858

**E.MAIL ID**

sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

**WEBSITES**

www.echoofhiscall.org
www.stpaulsmatriculation.com

**YOUTUBE CHANNEL**

Echo of His Call


## మీకు కనికరమును సమాధానమును ప్రేమయు విస్తరించునుగాక - యూదా 1 : 2.



*Sis. Sajini Cherian*



*Bro. Willem Jacobus Pretorius*

ప్రభువైన యేసుక్రీస్తు నామములో ప్రియమైన సహోదర మరియు సహోదరీమణులకు!

మన ప్రభువైన దేవుడు యేసుక్రీస్తు యొక్క కృప మీకు తోడైయుండును గాక. మీరు క్షేమముగా ఉన్నారని మేము ఆశించుచున్నాము. మేము మీ అక్కఱలకొరకు నిరంతరము ప్రార్థించుచున్నాము.

ఆయన పరిచర్యయైన ప్రతిధ్వనించుపిలుపు కొరకు ఆయన పరలోకపు ఆశీర్వాదములన్నిటి విషయమై మేము ఆయనకు కృతజ్ఞతలు తెలియజేయుచున్నాము. మా ప్రియ సహోదరి సజిని చెరియన్‌గారిని మా ఆంగ్ల ఉపసంపాదకురాలిగా మరియు సహోదరులు. విల్లెమ్ జాకోబస్ ప్రెటోరియస్ గారిని మా ఆఫ్రికన్ ఉప సంపాదకుడిగా ఇచ్చినందుకు దేవునికి మేము ఎంతగానో కృతజ్ఞతలను తెలియజేయుచున్నాము. దయచేసి వారిని జ్ఞాపకము చేసుకొనండి మరియు మిగిలిన 14 మంది ఉపసంపాదకులు మరియు వారి సహకారులు అనగా వారితో కలసి వారి ప్రదేశములలో పనిచేయుచున్నవారిని జ్ఞాపకము చేసుకొనుము.

ప్రతిధ్వనించుపిలుపు పరిచర్యల కార్యక్రమములన్నిటి విషయమై మేము మంచి స్పందనను పొందుకొను-చున్నాము. ప్రపంచమంతట ప్రభువు ప్రజల జీవితములను తాకుచున్నాడు. తన రాజ్యమును కట్టుటలో కూడ ప్రభువైన దేవుడు మమ్ములను వాడుకొనుచున్నాడు మేము ఎంతగానో కృతజ్ఞులమై యున్నాము.

మేము ఇప్పటికే మీకు వ్రాసిన ప్రకారము, మేము ప్రస్తుత దినములలో అనేక విధములైన ఆత్మసంబంధ-మైన పోరాటముల ద్వార వెళ్ళుచున్నాము. కాబట్టి మా కొరకు ప్రార్థించుమని మిమ్ములను వేడుకొనుచున్నాము.

అయితే మేము ఆత్మ సంబంధముగా వ్యతిరేక పరిస్థితుల ద్వార వెళ్లుచున్నప్పటికి, మేము మీ క్షేమము కొరకు ప్రార్థించు విషయములో ఆగిపోలేదు. ప్రపంచ వ్యవస్థ దినదినము మారుచున్న కారణమున, ప్రపంచమంతట ఉన్న దేవుని సేవకులందరు సర్వశక్తుడైన దేవుని నుండి కాపుదలను మరియు ఆయన ప్రత్యేకమైన హస్తమును తోడుగా ఉండవలసిన పరిస్థితిలో ఉన్నాము. మేము కూడ ఆత్మ సంబంధముగా యుద్ధ రంగములో ముందు వరుసలో ఉన్నామని మేము చెప్పగలము. మన దేవుడైన యేసుక్రీస్తు మన కర్త మరియు కాపాడువాడైయున్నాడు. ఆమేన్.

దేవుడు మిమ్ములను అత్యధికముగా ఆశీర్వదించునుగాక.

క్రీస్తుయేసునందు మీ సేవకులు,

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు అలెక్స్ శ్యాంసన్ శ్యామ్

(+91) 98412 71858 / 98410 71858, E.mail : sam@echoofhiscall.org

**Our Ministries:** ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) ✪ BIBLECOR - Postal Courses (3 languages) ✪ Media Ministry ✪ Online Courses ✪ Theological Correspondence Courses (2 languages) ✪ Church Planting ✪ Nehemiah Bible Colleges ✪ Gospel Printing Press ✪ Great Commission Partners ✪ St. Paul's Matriculation School ✪ Crusades ✪ Community Development

1వ పేజి తరువాయి భాగము...

ఉత్తమ భాగము ఏమనగా నేను బైక్ నడుపుచున్న వ్యక్తిని అనుసరించుచు ఉన్నప్పటికి, నా నావిగేషన్ వ్యవస్థ వేరే దారికి సంబంధించిన సూచనలను నిరంతరము చూపిస్తు ఉండెను. ఏది ఏమైనా, నా నావిగేషన్ చెప్పుచున్న దానిని నేను పూర్తిగా పట్టించుకోకుండ ఉండిపోయాను ఏలయనగా నేను అనుసరిస్తున్న వ్యక్తిమీద నాకు విశ్వాసము ఉండినది. అతడు ఇంతకు మునుపు అక్కడ ఉండిన కారణముచేత ఆ దారి అతనికి చక్కగా తెలుసు. సూచన కొరకు ఆధారపడుటకు ఒకరిని కలిగియుండుట అనేది ఎంతటి విశ్రాంతికరమైన కార్యము.

మీ జీవితమును ఈ విధముగా నడిపించుటకు మీరు ఎవరో ఒకరిని కలిగియుండినట్లు ఎప్పుడైన కోరుకొనియున్నారా? మీకు బదులుగా కఠినమైన మరియు క్లిష్ట నిర్ణయములను తీసుకొనే వ్యక్తిని మీరు కలిగియున్నట్లయితే మీరు చేయవలసినది ఏమనగా అతనిని అనుసరించడమే. నమ్మండి లేక నమ్మకపోండి, మేము అటువంటి వ్యక్తిని కలిగియున్నాము. ఆయన పేరే యేసుక్రీస్తు. ఆయనకు మన గతము, ప్రస్తుత కాలము మరియు భవిష్యత్తు కూడ తెలుసు. ఆయన ఇప్పటికే రేపటి దినాలకు కూడ అందుబాటులో ఉన్నాడు. మనకు ఏదైనా సంభవించకమునుపే దానినంతటిని ఆయన ఎరిగినవాడు. ఏలయనగా జగత్తు పునాది వేయబడకమునుపే ఆయన మనలను ఏర్పరచుకున్నాడు (ఎఫెసీ...1 : 4). ఆయన మనలో ప్రతి ఒక్కరి పట్ల చక్కని ప్రణాళికను కలిగియున్నాడు. యిర్మీయా 29 : 11వ వచన ప్రకారముగా, నేను మిమ్మునుగూర్చి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును, రాబోవు కాలమందు మీకు నిరీక్షణకలుగునట్లుగా అవి సమాధానకరమైన ఉద్దేశములేగాని హానికరమైనవి కావు, ఇదే యెహోవా వాక్కు.

మన జీవితములలో ఎటువంటి పరిస్థితులు చోటుచేసుకున్నప్పటికి, మన కొరకు దేవుడు ఉద్దేశించిన సంగతులనే మనము అనుసరించాలి. ఇది మంచిని, సవాలును మరియు జీవితపు వ్యతిరేక పరిస్థితులను కూడ చుట్టుముట్టు కుంటుంది.

## 1. మంచి పోరాటము పోరాడుము. చింతించువాడుగా కాకుండ యోధుడిగా ఉండుము!

ఛాలెంజింగ్, ఇబ్బంది కలుగజేయు మరియు నేడు తికమకపెట్టేవి అని మనము గ్రహించు పరిస్థితులను కూడ గుర్తించుట చాలా కష్టము, తుదకు ఇవి మన క్షేమముకొరకే పనిచేస్తాయి. దేవుడు మనలో ప్రతి ఒక్కరిని చింతించువారిగా ఉండుటకు పిలుపలేదు గాని యుద్ధవీరులుగా ఉండుటకు పిలిచాడు. తరచుగా, జీవితముయొక్క శ్రమలు మనలను నిరాశకు మరియు మన జీవితము యొక్క ఉద్దేశము యొక్క దృష్టిని కోల్పోవునట్లు నడిపిస్తాయి. ఏది ఏమైనా, యేసుక్రీస్తు ఈ లోకములోనికి వచ్చి, సిలువలో మరణించి నిత్యజీవము ఉన్నది అని తెలియజేయుటకు తిరిగిలేచాడు అన్న విషయమును మరచిపోవద్దు. మన ప్రస్తుత జీవితము క్షణికమైనది, రాబోవు నిత్యజీవమునకు సిద్ధపరచుచున్న శిక్షణగా పనిచేయుచున్నది. ఇక్కడ మనము అనుభవించుచున్న సమస్తము ఆయన స్వరూపములోనికి మార్చునవిగా ఉన్నాయి (2 కొరింథీ..3 : 18). పౌలు గారు తిమోతికి వ్రాసిన మొదటి పత్రిక 6 : 12వ వచనములో, మనము జీవించడములో ఉన్న ఉద్దేశము ఏమిటనగా నిత్యజీవములోనికి ప్రవేశించుట. కాబట్టి, మనమందరము మంచి పోరాటము పోరాడుటకు పిలుపబడ్డాము.

పౌలుగారి మాటలలో, విశ్వాస సంబంధమైన మంచి పోరాటము పోరాడుము, నిత్యజీవమును చేపట్టుము. దాని పొందుటకు నీవు పిలువబడి అనేక సాక్షులయెదుట మంచి ఒప్పుకోలు ఒప్పుకొంటివి.

ఈ ప్రాముఖ్యమైన యుద్ధమును మనము ఏ విధముగా చేయగలము? ఇది ప్రత్యేకముగా విశ్వాసము ద్వారానే. విశ్వాసము లేకుండ, ఈ నీతి పోరాటమును పోరాడుటకు మనము అసమర్థులము, మరియు అది లేకుండ మనము నిత్యజీవమును సంపాదించుకోలేము. మన ఉనికి యొక్క ఉద్దేశమునే మనము తప్పిపోవుచున్నాము అని ఇది సూచిస్తుంది. కీర్తనలు 144 : 1 ఎంతో చక్కగా తెలియజేయునదేమనగా, నాకు ఆశ్రయదుర్గమగు యెహోవా సన్నుతింపబడునుగాక ఆయన నా చేతులకు యుద్ధమును నా వ్రేళ్లకు పోరాటమును నేర్పువాడైయున్నాడు. దేవుడు మనకు శిక్షణను ఇచ్చువాడైయున్నాడు మరియు యుద్ధమునకు మనలను సిద్ధము చేయు మన పరలోక సైన్యమునకు ఆయన అధిపతియై ఉన్నాడు. ఆయన సైన్యములకు అధిపతి, జీవితము యొక్క సవాళ్లను ఎదుర్కొటకు మనలను బలపరచువాడు. నిర్గమకాండము 15 : 3 ప్రకటించునదేమనగా, యెహోవా యుద్ధశూరుడు యెహోవా అని ఆయనకు పేరు. ఆయన వలె మనము కూడ యుద్ధశూరులుగా ఉండాలని కోరుకొనుచున్నాడు అంతేకాని చింతించువారిగా కాదు. విశ్రాంతి నిశ్చయించబడినది, మనము సమస్తము తెలిసిన సైన్యాధిపతి నడుపుదల క్రింద ఉన్నాము. కాబట్టి, విడిచిపెట్టవద్దు! కలువరి సిలువలో మన సైన్యాధిపతియైన ప్రభువు చేత జయించిన యుద్ధమును మనము చేయుచున్నామని జ్ఞాపకము పెట్టుకుందాము.


*God trains my fingers for battle*

## 2.యుద్ధముచేయుటకు ఆయుధములు!

యుద్ధము చేయుటకు దేవుడు మనకు శక్తివంతమైన ఆయుధములను అనుగ్రహించాడు. 2వ కొరింథీ...10 : 4నందు, మనము ఈ ఆయుధములను గురించి చదువుకొంటాము. మా యుద్ధోపకరణములు శరీర సంబంధమైనవికావుగాని, దేవుని యెదుట దుర్గములను పడద్రోయజాలినంత బలముకలవైయున్నవి.

ఈ ఆయుధములు దుర్గములను పడద్రోయ శక్తికలిగినవి, అవి పాపము, దాసత్వము, లేక తరతరములనుండి వచ్చు శాపములు అనగా ఓటములవలె మనము భావించునట్లు చేయు శాపములు కావచ్చును. రోగము లేక విరిగిన మనస్సు మీ కుటుంబములో మాటిమాటికి వస్తు ఉండుటను మీరు చూస్తు ఉన్నట్లయితే, ఈ ఆయుధములను ఉపయోగించుటకు ఇది సమయము. కలువరి సిలువలో మన కొరకు కార్చిన యేసుక్రీస్తు రక్తమును ఉపయోగించి విజయమును కోరుకొనుము. ఈ ఆయుధమును ఉపయోగించుటకు ప్రారంభము చేద్దాము- దేవుడు, మన జీవితముల యొక్క యుద్ధములకు వ్యతిరేకముగా పోరాడుటకు.

## అన్ని యుద్ధముల విషయమై పోరాడవలసిన అవసరము లేదు!

ఏది ఏమైనా, అన్ని యుద్ధముల విషయమై పోరాడవలసిన అవసరము లేదని మనము గ్రహించాలి. కొన్ని యుద్ధములు లేక సవాళ్లు ప్రాముఖ్యమైన యుద్ధమునుండి మనలను దారి తప్పించుటకు వస్తాయి. జ్ఞానముతో ఏ యుద్ధములు చేయాలో ఎన్నుకొనుటకు నేర్చుకోవాల్సిన అవసరత మనకు ఉన్నది.

అక్కరలేని యుద్ధములు చేయుటకు మీ శక్తిని, సమయమును మరియు బలమును వ్యర్థము చేసుకొనవద్దు. మన జీవితములకు వ్యతిరేకముగా వచ్చు ప్రతి యుద్ధములో మనము పోరాడినట్లయితే, మనము అలసిపోతాము మరియు విసిగిపోతాము. పోరాడుటకు ఏ యుద్ధము చేయుటకైతే దేవుడు మనలను పిలిచాడో ఆ నిజమైన యుద్ధమును మనము తప్పిపోతాము.

## గొప్ప పిలుపు, గొప్ప సవాళ్లు!

దేవుడు మిమ్ములను గ్రేట్ కమీషన్ కొరకు పిలిచినప్పుడు, దానిని నెరవేర్చకుండ మిమ్ములను ఆపివేయు సవాళ్లు ఎదురౌతాయి, ఏది ఏమైనా, మనము సవాళ్ల విషయమై ఎక్కువగా కేంద్రీకరించినట్లయితే, వాటి వెనుక ఉన్న ఆశీర్వాదములను పోగొట్టుకుంటాము.

మొదటి సమూయేలు గ్రంథములో చెప్పబడిన దావీదు మరియు గొల్యాతుల కథ దీనిని చక్కగా ఉదహరిస్తుంది-మనలో అనేకులకు బాగా తెలిసిన కథ ఇది.

ఇక్కడ గొల్యాతు ఇశ్రాయేలీయులలో నుండి తనతో పోరాడుటకు ఒకరిని పంపమని సవాలు విసిరినట్లుగా మనము చూస్తాము. అతడు ఈ విధముగా 40 రోజులు కనికరము లేకుండ వారి దగ్గరకు వచ్చి కేకలు వేస్తు వారిని శపించుచు ఇశ్రాయేలీయులలో గొప్ప భయమును కలుగజేసెను. ఇశ్రాయేలీయులు గొల్యాతు దగ్గరికి వచ్చిన ప్రతిసారి అతనిని చూచి మిక్కిలి భయపడి పారిపోవుచుండిరి (1 సమూయేలు 17 : 24).


ఏదిఏమైనా, 1వ సమూయేలు 17 : 26నందు దావీదు యొక్క ప్రతిస్పందనను మనము పరిశీలిద్దాము. ......జీవముగల దేవుని తిరస్కరించుటకు ఈ సున్నతిలేని ఫిలిష్తీయుడు ఎంతటివాడు? దావీదు ఫిలిష్తీయుని మాటలను తట్టుకోలేకపోయాడు. మనము చాలా లోతుగా అతని ప్రతిస్పందనను గమనించినట్లయితే, దావీదు యొక్క యుద్ధ తంత్రమును గమనించగలము.

అతడు తన సమన్వయను దేవునితో సంబంధమును కలిగించాడు, తనకు వ్యతిరేకముగా ఎవరు మాట్లడే అవకాశము ఇవ్వకుండ తిరస్కరించాడు. దావీదు దృష్టిలో ఈ యుద్ధము ఎంతమాత్రము అతనిది కాదు గాని దేవునిది.

తరచుగా, మనము మన యుద్ధములను మన చేతులలోనికి తీసుకొనడానికి ప్రయత్నించి వాటి విషయమై పోరాటము చేస్తాము. ప్రియమైన స్నేహితులారా, బలమైన యుద్ధ శూరుడైన ప్రభువునకు మీ యుద్ధములను సమర్పించుమని నేను మిమ్ములను వేడుకొనుచున్నాను. ఆయన మీ పక్షమున పోరాడును. దురదృష్టవశాత్తు, మనము తరచుగా మనకుగా మనము యుద్ధము చేయుటకు ప్రయత్నించి అలసిపోతాము, ఇది మనలను విసిగిపోయేటట్లుగా మరియు కొన్నిసార్లు మనము విశ్వాసము నుండి తొలగిపోయేటట్లుగా చేస్తుంది.

## 3. మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగును!

ప్రియమైన సోదర మరియు సోదరీమణులారా, యుద్ధరంగములోనికి దేవుడు దావీదును తీసుకొనివచ్చుటలో ఒక ప్రత్యేకమైన ప్రణాళిక ఉన్నది. ప్రారంభములో దావీదు తాను కేవలము తన సహోదరులకు భోజనము తీసుకొని వెళుచున్నాడని భావించాడు గాని దేవుడు తన ప్రణాళికను అతని పట్ల కలిగియుండెను. దావీదును ఇశ్రాయేలు రాజుగా చేయుటకు ముందుకు వెళ్లుటలో ఇది మొదటి మెట్టు. దావీదు ఎటువంటి అవగాహన లేనివాడుగా ఉండెను. దేవుడు దావీదుకొరకు ఆశ్చర్యకరమైన ప్రణాళికను మరియు ఆశీర్వాదమును భద్రపరచియుండెను, అయితే అతడు మొదట సవాలును ఎదుర్కొనవలసియుండెను అనగా యుద్ధమును ఎదుర్కొనవలసియుండెను. ఇది మన జీవితములలో అనేక విధమైన మార్గములలో సమాంతరతను చూపిస్తుంది. అనేకసార్లు మనము



*David fought with Goliath*

యుద్ధముల వెనుక ఉన్న ఆశీర్వాదములమీద కేంద్రీకరించడానికి బదులుగా యుద్ధములచేత కొనిపోబడతాము.

దావీదు గొల్యాతును యుద్ధ రంగములో ఎదుర్కొనాలని దేవుడు కోరుకొన్నాడు. అది దేవుని ప్రణాళికలో భాగము. ఏది ఏమైనా, సాతాను మన జీవితములలో దేవుని ప్రణాళికను పాడుచేయుటకు ఎల్లప్పుడు వెదకుచు ఉంటాడు.

తరువాయి భాగము 6వ పేజిలో


नहेम्याह बाइबल कॉलेज
रेसिडेन्शल कॉलेज, चेन्नई।

माध्यमः हिन्दी

सदस्यता के लिए पंजीकृत उम्मीदवार - ATA

सुविख्यात अंतर्राष्ट्रीय मसीही अगुवे तथा पिछले 54 वर्षों से सेवारत वरिष्ठ पासवान

Diploma in Ministry : One year
Diploma in Theology : Two years
Bachelor of Theology : Three years

योग्यता 10 वी या अधिक
जल्दी करें!

**Contact : The Chairman, Nehemiah Bible College.**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

✶ ऑनलाइन कक्षाएं उपलब्ध हैं ✶

GREAT COMMISSION PARTNERS

ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు



భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## నవంబర్ 19 2023 నుండి డిశంబర్ 18 2023 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## స్తుతించుట కొరకు విషయాలు

**నవంబర్ 19.** 2023-2024వ సంవత్సరమునకుగాను మొదటి సెమిస్టర్‌ను మా నెహెమ్యా బైబిల్ కళాశాలలు విజయవంతముగా పూర్తిచేసుకోవడానికి ఆశీర్వదించినందుకు.

**నవంబర్ 20.** మా ముద్రణాయంత్రములో 16 భాషలలో మా మాసపత్రికను ముద్రించి మరియు ప్రచురించి మిషన్‌ఫీల్డులకు పంపించుటకు బలపరచుచున్నందుకు.

**నవంబర్ 21.** మా వైద్యపరిచర్యలో దేవుని ఆశ్చర్యకార్యములను బట్టి.

**నవంబర్ 22.** మా ఆదివారపు కార్యక్రమములు, మా ప్రధానసంఘము మరియు దాని శాఖ సంఘములు సువార్త అందని ప్రజలకు సువార్తను అందించుటలో బలపరచుచున్నందుకు.

**నవంబర్ 23.** పలురకములైన పరిచర్యలద్వార సువార్తను ప్రచురించే విషయములో మా సీనియర్ పాస్టర్‌గారికి ఉన్న సమర్పణను బట్టి.

**నవంబర్ 24.** ప్రతిధ్వనించుపిలుపు మాసపత్రిక పరిచర్యకు సహకరించు సమర్పణ కలిగిన ఉపసంపాదకులతో దేవుడు మా పరిచర్యలను ఆశీర్వదించినందుకు.

**నవంబర్ 25.** మా ప్రార్థన భాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాసభాగస్వాములు, జీవిత భాగస్వాములు మరియు గ్రేట్ కమీషన్ భాగస్వాములు మరియు వారి కుటుంబములపట్ల దేవుడు కనికరము చూపిస్తున్నందుకు.

**నవంబర్ 26.** మా నిరంతర సహకారులు మరియు మా పరిచర్యలో వారి పాలుపంపులకొరకు.

**నవంబర్ 27.** ప్రతిధ్వనించుపిలుపు పరిచర్యల పట్ల మా కార్యాలయము మరియు ముద్రణాయంత్రమునకు సంబంధించిన పనివారు మరియు వారి సమర్పణను బట్టి.

**నవంబర్ 28.** మా నూతన ఆంగ్ల ఉపసంపాదకురాలైన సహోదరి. సజిని చెరియన్ మరియు ఆఫ్రికన్ ఉపసంపాదకుడైన సహోదరుడు. విల్లెమ్ జాకోబస్ ప్రేటోరియస్‌లతో మమ్ము-లను ఆశీర్వదించినందుకు.

**నవంబర్ 29.** మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ మీడియా పరిచర్యద్వార సువార్త అందని ప్రజలకు సువార్తను అందించుటలో మాకు సహాయము చేస్తున్నందుకు.

**నవంబర్ 30.** మా ప్రధాన కార్యాలయము మరియు దాని శాఖలను ఎక్కువమంది పిల్లలతో సండేస్కూలును ఆశీర్వదించి-నందుకు.

**డిశంబర్ 01.** సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ మరియు నెహెమ్యా బైబిల్ కళాశాలల ఉపాధ్యాయులను మరియు విద్యార్థులను దేవుడు కాపాడినందుకు.

**డిశంబర్ 02.** రెసిడెన్షియల్ మరియు సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాలలను ఎక్కువమంది విధ్యార్థులతో మరియు అత్యధిక ఆసక్తితో 2వ సెమిస్టర్‌ను ప్రారంభము చేయుటకు మమ్ములను ఆశీర్వదించి-నందుకు.

**డిశంబర్ 03.** ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యల కార్యములన్నిటిపైన తన చేతులను దేవుడు ఉంచినందుకు.

## ప్రార్థించుటకొరకు విషయాలు

**డిశంబర్ 04.** మా సీనియర్ పాస్టర్‌గారైన యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబ సభ్యులను సమస్త కీడులనుండి కాపాడు విషయమై.

**డిశంబర్ 05.** తన జీవిత చరిత్రను వ్రాయుటలో మా సీనియర్ పాస్టర్‌గారు విజయమును సాధించుటకొరకు.

**డిశంబర్ 06.** ప్రపంచమంతటా ఉన్న మిషనరీలు మరియు పాస్టర్ల దైవిక కాపుదల కొరకు.

**డిశంబర్ 07.** ఇశ్రాయేలు మరియు పాలస్తీనాల మధ్య యుద్ధము ముగించబడి ముందు ఉన్న ఐక్యత మరియు సమాధానము తిరిగి ఇరు దేశాలు పొందుకొనుట కొరకు.

**డిశంబర్ 08.** మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల మరియు నెహెమ్యా బైబిల్ కళాశాల ఉద్యోగస్థులు మరియు విద్యార్థుల కొరకు.

**డిశంబర్ 09.** ప్రపంచములో కౌమారదశ మరియు యౌవన దశలో ఉన్న వారందరు ఆత్మహత్య చేసుకోవాలి అన్న ఆలోచననుండి విడుదల పొందుట కొరకు.

**డిశంబర్ 10.** ప్రపంచమంతటా భూకంపములు మరియు తుఫానులవంటి ప్రకృతి విపత్తులు నిలిపివేయబడుట కొరకు.

**డిశంబర్ 11.** అన్ని రకములైన విశ్వాసము కలిగిన ప్రజల మధ్య ఐక్యత కొరకు.

**డిశంబర్ 12.** మా పరిచర్య విస్తరణ మరియు సువార్త ప్రపంచమంతటా ప్రకటించబడుట కొరకు.

**డిశంబర్ 13.** తలిదండ్రులు వారి కుటుంబములలోని పిల్లలు మరియు యౌవనస్థులను సరియైన రీతిలో పెంచు విషయములో దేవుని నడుపుదల కొరకు.

**డిశంబర్ 14.** ప్రపంచమంతటా ఉన్న అన్ని క్రైస్తవ పరిచర్యలలో ఒక గొప్ప ఉజ్జీవము వచ్చుట కొరకు.

**డిశంబర్ 15.** భారతదేశములోని మణిపూర్ రాష్ట్రములో సమాధానము మరియు ఐక్యత తిరిగివచ్చుట కొరకు.

**డిశంబర్ 16.** మా ప్రధాన సంఘము మరియు దాని శాఖ సంఘములలో ఉన్న విశ్వాసుల యొక్క మంచి ఆరోగ్యము మరియు దైవిక కాపుదల కొరకు.

**డిశంబర్ 17.** మా ప్రతిధ్వనించు పిలుపు యూట్యూబ్ మీడియా పరిచర్య ద్వార అనేక నూతన ఆత్మల రక్షణ విషయమై.

**డిశంబర్ 18.** ఈ తరములో ఉన్న పిల్లలు మరియు యౌవనుల కొరకు ప్రార్థించుటలో పిల్లలు మరియు యౌవనస్థుల కొరకు గ్లోబల్ విజన్ కేర్ పరిచర్యలో అనేకమంది తమ పేర్లను నమోదు చేసుకొను విషయమై.

4వ పేజి తరువాయి భాగము

## 4. తొలగిపోవుటకు నేర్చుకొనుము!

దావీదు గొప్ప ఆశ మరియు ఆసక్తితో మాట్లాడుచున్న సమయములో, తాను ఒక స్వరమును విన్నాడు. 1 సమూయేలు 17 : 28 నందు వ్రాయబడినదేమనగా- ఏలీయాబు అనగా దావీదు యొక్క పెద్ద అన్న మనుష్యులతో దావీదు మాట్లాడుట విన్నప్పుడు, కోపముతో అతడు మండి-పోయాడు. అతడు దావీదును ఈ విధముగా అడిగాడు-నీవిక్కడికి ఎందుకు వచ్చితివి? అరణ్య-ములోని ఆ చిన్న గొఱ్ఱె మందను ఎవరి వశము చేసితివి? దావీదు గర్వమును మరియు హృదయపు చెడుతనమును కలిగినవాడని యుద్ధము చూచుటకే వచ్చాడని ఏలీయాబు అతనిని నిందించాడు. దావీదు మీద ఈ నింద చాలా చురుకైనది మరియు గాయ-పరచునది.

ఎందుకు ఈ విధముగా చూడబడ్డాడో లేక ఈ విధముగా నిందించబడ్డాడో గ్రహించలేని స్థితిలో దావీదు ఉండెను. అప్పుడు దావీదు నేనేమి చేసితిని? మాటమాత్రమే పలికితినని ప్రశ్నించాడు. తుదకు, దావీదు 1 సమూయేలు 17:29 మరియు 30 వచనా-లలో ఉదహరించబడిన విధముగా ఆ పరిస్థితినుండి తొలగిపోవుటకు నిర్ణయించుకున్నాడు. ఈ వచనము నాతో ప్రతిధ్వనిస్తుంది ఏలయనగా కొన్నిసార్లు మనము కూడ తొలగిపోవుటకు మరియు మరొక దిశలో చూచుటకు నేర్చుకొనవలసినవారమై-యున్నాము.

దావీదు అక్కడే నిలవబడి తన సహోదరునితో వాగ్వాదము చేయు అవకాశము ఉన్నది మరియు తన మీద మోపిన నిందల విషయమై తనను తాను సమర్థించుకోవచ్చును. ఆ విధముగా చేయుటకు అతనికి సర్వహక్కులు ఉన్నాయి, ఏలయనగా అతడు అనేకమంది ప్రజల ముందు నిందించబడి మరియు అవమానపరచ-బడ్డాడు. ఏదిఏమైనా, దావీదు పోరాడుటకు ఎన్నుకొనలేదు. బదులుగా, అతడు అక్కడ నుండి తొలగిపోవుటకు నిర్ణయించుకున్నాడు.

## 5. మీ యుద్ధభూమిని వృధాచేయవద్దు!

ప్రియమైన స్నేహితులారా, కొన్ని పరిస్థితులనుండి తొలగిపోవుటకు దేవుడు మనకు జ్ఞానమును అనుగ్రహించునుగాక. మీరందరు గొప్ప ఉద్దేశము కొరకు పిలువబడ్డారు మరియు మీరు దేనిని చేయుటకు పిలువబడ్డారో దానినుండి తొలగి-పోయేటట్లు చేసే ఏలీయాబు పలికిన మాటలవలె ఉండు మాటలకు చెవిని ఇవ్వవద్దు. మన జీవితములలో ఏలీయాబులకు వ్యతిరేకముగా పోరాటము చేయుటకు బదులుగా, గొల్యాతులను ఎదుర్కొనుటకు మన ప్రయత్నములను ఉంచుటకు మనము కేంద్రీకరించాలి. ప్రభువుకొరకు జీవించుటకు ప్రాముఖ్యమైన నిర్ణయములను మనము తీసుకొనినప్పుడు వ్యతిరేకతను మరియు ఆటంకములను మనకు ఎదురుకావడము అనేది సహజము. ఏలీయాబువంటి ప్రజల ద్వార ఇటు-వంటి ఆటంకములు వస్తాయి. ఏది ఏమైనా, వారి నిందలను మరియు వ్యతిరేకత మనలను పాడుచేసే విధముగా అనుమతించినట్లయితే, మన ఆసక్తి, సమర్పణ మరియు ఉత్సాహము ఉద్రిక్తపడునట్లు చేస్తాయి.

ఏలీయాబు చేసిన నిందలను మనము చూద్దాము.

నీవిక్కడి కెందుకు వచ్చితివి?

అరణ్యములోని ఆ చిన్న గొఱ్ఱె మందను ఎవరి వశము చేసితివి?

నీ గర్వమును నీ హృదయపు చెడుతన-మును నేనెరుగుదును.

యుద్ధము చూచుటకే గదా నీవు వచ్చితివి.

దావీదు తన మీద మోపబడిన ఈ



*Eliab asked questions to David*

నిందలన్నిటికి జవాబులను చెప్పుటకు ప్రారంభము చేసినట్లయితే, అతడు గొల్యాతుతో పోరాడుటకు బదులుగా ఏలీయాబుతో పోట్లాడవలసి ఉండేది. యుద్ధభూమి అతనిని దేవుడు పంపిన ఉద్దేశము నెరవేరబడియుండేది కాదు. గొల్యాతుతో యుద్ధము చేయుటకు దేవుడు నిన్ను పిలిచినట్లయితే, ఏలీయాబులతో యుద్ధము చేయుటకు మీ సమయమును వృథా చేయవద్దు. మీ యుద్ధములను జ్ఞానముతో ఎన్నుకొనుము. ప్రపంచములోని ఏలీ-యాబులతో పోరాటము చేయుట మన యుద్ధము కాదు అయితే గొల్యాతులతో పోరాటము చేయటమే. అక్కడ నుండి దూరముగా వెళ్లిపోవుటకు నేర్చుకొనుము!!

తరువాయి భాగము 9వ పేజిలో


నెహెమ్యా బైబిల్ రెసిడెన్షియల్ కళాశాల, చెన్నై.

Chepauk & Santhoshapuram, Chennai.

మీడియమ్: తమిళ్

సభ్యత్వముకొరకు రిజిస్టర్ చేసుకొన్న క్యాండిడేట్ ఏసియా థియాలజికల్ అసోసియేషన్ (ATA)
గడచిన 54 సంవత్సరములనుండి సీనియర్ పాస్టర్లు మరియు
అంతర్జాతీయ క్రైస్తవ నాయకులచేత గుర్తించబడినది

Diploma in Ministry : One year
Diploma in Theology : Two years
Bachelor of Theology : Three years

అర్హత: 10వ తరగతి మరియు దానిపైన
అడ్మిషన్‌కొరకు త్వరపడండి!

Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, BELLS ROAD, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

## ప్రధాన కార్యాలయములోని మా పరిచర్యల కొరకు దయచేసి ప్రార్థించుము

| | | |
|---|---|---|
| 1. ప్రార్థన కార్యక్రమము | - | 24 గంటలు |
| 2. బైబిల్ కోర్- బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులు | - | ఇంగ్లీషు, తమిళ్ మరియు హింది |
| 3. ప్రతిధ్వనించు పిలుపు | - | మాస పత్రికలు |
| ఇంగ్లీషు, తమిళ్, మళయాళమ్, తెలుగు, హింది, కన్నడ, మరాఠి, గుజరాతి, బెంగాలి, ఒడియా, నేపాలి, అస్సామెసె, పంజాబి, ఉర్దు, సిన్హల మరియు ఆఫ్రికన్ | | |
| 4. నెహెమ్యా బైబిల్ కళాశాలలు ( మూడు కేంద్రాలు) ( సాయంకాల మరియు రెసిడెన్షియల్) | | |
| 5. వేదాంత కరస్పాండెన్స్ కోర్సులు | - | ఇంగ్లీషు మరియు తమిళము |
| 6. సువార్త భాగస్వాములు (పాస్టర్ల నెట్‌వర్క్) | | |
| 7. శిక్షణ కార్యక్రమములు | | |
| 8. క్రూసేడులు | | |
| 9.సాహిత్యమును పంచుట మరియు దానిని కొనసాగించుట | | |
| 10. సువార్త ముద్రణా యంత్రము | - | ప్రచురణలు |
| 11. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల | - | గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల |
| 12. సండేస్కూల్స్ | : | ఆదివారము ఉదయము 8:30 మరియు సాయంకాలము 4 గంటలకు |
| 13. తమిళ కార్యక్రమములు | : | ఆదివారము ఉదయము 8 మరియు 10 గంటలకు |
| 14. హిందీ కార్యక్రమములు | : | ఆదివారము సాయంకాలము 4 గంటలకు |
| 15. తెలుగు కార్యక్రమము | : | ఆదివారము సాయంకాలము 5 గంటలకు |
| 16. ఇంగ్లీషు మరియు తమిళ కార్యక్రమము | : | ఆదివారము సాయంకాలము 6 గంటలకు |
| 17. స్త్రీల ప్రార్థన | : | బుధవారము సాయంకాలము 5:30 గంటలకు |
| 18. పురుషుల ప్రార్థన | : | శుక్రవారము సాయంకాలము 7 గంటలకు |
| 19. శిష్యత్వపు సమావేశము | : | శనివారము సాయంకాలము 6 గంటలకు |
| 20. గృహ కూడికలు | : | మంగళ మరియు గురువారము సాయంకాలము 6:30 గం. |
| 21. ప్రత్యేక ప్రభువు బల్ల | : | ప్రతి నెలలో మొదటి ఆదివారము ఉదయము 6 గం. |
| 22. పరిచారకుల పున:సమీక్ష సమావేశము | : | మొదటి శనివారము సాయంకాలము 5:30 గంటలకు |
| 23. తలిదండ్రుల ప్రార్థన | : | మొదటి ఆదివారము సాయంకాలము 4 గంటలకు |
| 24. రాత్రి పార్థన | : | రెండవ శుక్రవారము రాత్రి 9:30 గంటలకు |
| 25. ఉపవాస ప్రార్థన | : | మూడవ శనివారము ఉదయము 9:30 గంటలకు |
| 26. ప్రభువు బల్ల | : | రెండవ ఆదివారపు కార్యక్రమములు |
| 27. యౌవనుల మరియు పిల్లల ప్రార్థన | : | ప్రతిరోజు రాత్రి 10 గంటలకు |
| 28. ఉద్యోగస్థుల ధ్యానము | : | ప్రతిరోజు ఉదయము 9 గంటలకు |
| 29. కార్యాలయము | : | ఉదయము 9 నుండి రాత్రి 9 వరకు (ఆదివారములు తప్ప) |

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్‌కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద వేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే టైటిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్‌డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విధ్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. "ECHO OF HIS CALL EDUCATIONAL TRUST" అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి

# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)

## ఆయన ఉద్దేశములలో ఏదియు ఆయననుండి నిలిపివేయబడదు!

## NO PURPOSE OF HIS CAN BE WITHHELD FROM HIM!

1969వ సంవత్సరములో, నేను ప్రభువైన యేసుక్రీస్తును నా స్వంత రక్షకునిగా అంగీకరించినప్పుడు, నేను పాస్టర్ యస్. దేవదాసన్, (హెరాల్డ్ ఆఫ్ హిజ్ కమింగ్ యొక్క సంపాదకుడు) పరిచర్యలో ప్రవేశించాను. ప్రభువును సేవించుటకు అతడు నాకు ఆత్మసంబంధమైన శిక్షణను ఇచ్చాడు మరియు నేను అతనితో 3 సంవత్సరాలు ఉన్నాను.



*Pr. S. Sam Selva Raj & Rev. S. Devadasan*

ఒక రోజు రాత్రి అతనితో కలసి చాలా సమయము ప్రార్థించు-చుంటిని. అకస్మాత్తుగా అతడు నాతో మాట్లాడటం ప్రారంభించి భవిష్యత్తులో ప్రపంచం ఏ విధముగా ఉంటుంది మరియు భవిష్యత్తులో దేవుడు నా ద్వార ఏమి చేయబోవుచున్నాడని చెప్పాడు. అతడు గొప్ప విషయములు మాట్లాడాడు. ఆ సమయములో, నేను ఆ విషయములను గురించి ఏమియు ఆలోచించలేదు. అతడు భవిష్యత్తులో గొప్ప పరిచర్యలను చేస్తానని నా గురించి ప్రవచించిన ప్రకారముగా నేను విద్యాపరమైన అర్హతలు, లేక డబ్బు లేక మానవ శక్తి అను వీటినన్నిటిని కలిగియుండలేదు!

నేను అతనికి నా కొరతలను గురించి వివరించి అతనితో, పాస్టర్, ప్రభువు పరిచర్యలో అత్యల్పుడైన సేవకుడిగా ఉంటే చాలును అని చెప్పాను. అప్పుడు అతడు నాతో-ఒక సాధారణమైన వ్యక్తిని ఉన్నత శిఖరాలకు తీసుకొనిపోవుటకు రెండు విషయాలు అక్కఅగా ఉన్నాయి అవేవనగా (ఎ) విశ్వాసము మరియు (బి) మంచి మనస్సాక్షి వీటిని గురించి పౌలు తిమోతికి వ్రాసిన మొదటి పత్రిక 1 : 19వ వచనములో చెప్పాడు. నీ కన్నుల విషయమైన నీవు జాగ్రత్త తీసుకుంటునట్లు వీటి విషయమై జాగ్రత్త తీసుకొన్నట్లయితే, నీవు ఖచ్చితముగా ఈ ఆత్మసంబంధమైన ప్రముఖ స్థానములను అనగా నేను ఇప్పుడే నీతో చెప్పిన వీటినన్నిటిని పొందుకుంటావు. దేవుడు ఈ సంవత్సరములన్నిటిలో నా శక్తికొలది వీటివిషయమై జాగ్రత్త తీసుకోవడానికి నాకు సహాయము చేశాడు.

నేను ఈ ఆర్టికల్‌ను వ్రాయుట ప్రారంభము చేయకమునుపే ప్రభువు నాతో మాట్లాడాడు. నేను మౌనినైయుంటిని మరియు అతని మృధువైన మరియు మెల్లగా వినిపించు స్వరమును నా చెవులతో వింటు ఉంటిని! అతడు నాతో, నా ప్రియమైన కుమారుడా, నీవు నిలువబడిన ఈ భవనమును గురించి ఒక క్షణము ఆలోచించుము. నీవు ఏ విధముగా దీనిని సంపాదించుకున్నావు? ప్రస్తుతము ఈ భవనము ద్వార జరుగుచున్న పరిచర్యలను గురించి ఆలోచించుము. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉంచబడియున్న అధునాతన పరిజ్ఞానముతో కూడిన సువార్త ముద్రణాయంత్రమును చూడుము! మొదటి అంతస్థులో కూడుకొను నా సంఘము ద్వార 24 గంటలు జరుచున్న ప్రార్థన కార్యక్రమములను గురించి ఎప్పుడైనా ఆలోచించావా? నెహెమ్యా బైబిల్ కళా-శాలల పరిచర్యల గురించి మరియు మొదటి అంతస్థులోని మరొక భాగమున కళాశాల యౌవనస్థుల కొరకు నిర్వహించబడుచున్న యౌవనస్థుల పరిచర్య గురించి నీవు ఆలోచించావా? రెండవ అంతస్థులో జరుగుచున్న ప్రతిధ్వనించు పిలుపు కార్యాలయములో జరుగుచున్నదానిని గురించి ఎప్పుడైనా ఆలోచించావా?

నీ సామర్థ్యమునకు మించి పరిచర్యలను చేయుట కొరకు, నేను నీకు అనేకమంది అహరోనులను మరియు యెహోషువాలను ఇచ్చాను. వీరందరు అధిక శక్తివంతులైనవారుగా మరియు నీ కన్న జ్ఞానము కలిగిన-వారుగా ఉంటు నీకు ఎల్లప్పుడు సహాయము చేయుటకు నీకు ఇవ్వబడ్డారు, ఈ విధముగా నేను నిన్ను ఆశీర్వదించాను. నీవు ఈ ఆశీర్వాదములను గురించి ఆలోచించకపోయినప్పటికి, నేను నిన్ను గురించి ఆలోచన చేయుదును. నేను నిన్ను పిలిచినప్పుడు ఏ విధముగా ఉంటివి? ప్రస్తుతము ఏ విధముగా ఉన్నావు? నేను నీ పరిచర్యలను అధికము చేస్తాను. నా సేవకుడైన పాస్టర్ యస్ దేవదాసన్ నీకు బోధించిన ప్రకారముగా, నీ విశ్వాసమందు మరియు మంచి మనస్సాక్షి విషయములో స్థిరముగా ఉండుము. నీ జీవితములో కఠినమైన మరియు కష్ట మార్గముల ద్వార వెళుచున్నప్పుడు నిరుత్సాహ-పడవద్దు. నిన్ను పిలిచిన వాడను నేను కానా? నా నోటి ద్వార ఏమైతే మాట్లా-డానో, నేను దానిని నా స్వంత చేతులతో నెరవేరుస్తాను. ధైర్యముగా ఉండుము మరియు దేనిని గురించి విసుకు చెందవద్దు.

కొన్నిసార్లు ప్రభువు నా ద్వారా చేయు గొప్ప విషయాలను మరియు ఆశ్చర్య కార్యములను పూర్తిగా గ్రహించుటకు నేను అసమర్థ్యుడనుగా ఉంటాను. ప్రియమైన సహోదర మరియు సహోదరీ, దేవుడు మీపైన ఉంచిన నాయకులకు లోబడుము. ఈ లోకమర్యాదను అనుసరింపకుము, అయితే నాయకులకు లోబడి మీ విశ్వాసమును మరియు మంచి మనస్సాక్షిని కాపాడుకొనుము. నీవు దేవుని యెదుట మరియు నీ నాయకుల యెదుట సత్యవంతుడిగా జీవించినట్లయితే, ఆయన నీ ద్వార గొప్ప విషయాలను నెరవేరుస్తాడు. గొప్ప కార్యములను చేయుటకు దేవుడు నిన్ను వాడుకొను-చున్నప్పుడు దానిని ఎవరు ఆపలేరు. నేను సమస్త ఘనత మహిమను దేవునికే చెల్లించుదును.

*******

6వ పేజి తరువాయి భాగము

## 6. గురియొద్దకు పరుగెత్తుటకు నేర్చుకోవాలి!



ఎప్పుడు తొలగిపోవాలో మరియు ఎప్పుడు గురియొద్దకు పరుగెత్తాలో మనము నేర్చుకోవాల్సిన అవసరము ఉన్నది. 48వ వచనములో, గొల్యాతుకు వ్యతిరేకముగా పోరాడుటకు యుద్ధరంగము వైపునకు దావీదు పరుగెత్తడమును మనము చూస్తాము. ప్రతి ఒక్కరు గొల్యాతునుండి దూరముగా పరుగెత్తుచున్నప్పుడు, దావీదు అతని యొద్దకు పరుగెత్తాడు. మీ యుద్ధములను ఎన్నుకొనుటకు నేర్చుకొనుము. నిరుత్సాహపరచే, నిందించే, అబద్ధపు, అవమానపరచే మాటలను పట్టించుకోవద్దు మరియు మీ పిలుపుపై కేంద్రీకరించుము మరియు దానివైపునకు పరుగెత్తుము. విడిచిపెట్టవద్దు!

తన యుద్ధములను ప్రారంభములోనే ఏ విధముగా ఎన్నుకోవాలో దావీదుకు తెలుసు. దావీదు తన జీవితమంతయు, యుద్ధభూమిలో తన శత్రువులతో మాత్రమే కాదు గాని తన సన్నిహిత కుటుంబ సభ్యులతో కూడ నిరంతరము యుద్ధము చేయవలసియుండెను.

## 7. మీ యుద్ధములను ప్రభువునకు అప్పగించుము!

2 సమూయేలు 16వ అధ్యాయములో, మనము వృద్ధాప్యములో, పరిపూర్ణుడుగా, అలసిపోయిన దావీదును చూస్తాము. తన రాజ్యమును తీసుకొనిన తన కుమారుడైన అబ్షాలోమునుండి అతడు పారిపోవుచున్నాడు. నా కుమారులమీద ఆధారపడి విశ్రాంతి పొందుకోవాలని ఆలోచిస్తున్న సమయములో దావీదు తన ప్రాణమును కాపాడుకోవడానికి పారిపోవలసి వచ్చినది! దావీదు శారీరకముగా, మానసికముగా మరియు ఉద్రేకపూర్వకముగా అలసిపోయాడు. ఈ సమయములో దావీదు షిమీని కలుస్తాడు. ఈ షిమీ సౌలు కుటుంబ సభ్యుడు, ఇతను దావీదుకు



***Shimei cursed David***

వ్యతిరేకముగా చాలా బలమైన మాటలను ఉపయోగించి శపించాడు.

నరహంతకుడా, దుర్మార్గుడా ఛీపో, ఛీపో, నీవు ఏలవలెనని నీవు వెళ్లగొట్టిన సౌలు ఇంటివారి హత్యను యెహోవా నీ మీదికి రప్పించి, యెహోవా నీ కుమారుడైన అబ్షాలోము చేతికి రాజ్యమును అప్పగించియున్నాడు, నీవు నరహంతకుడవు గనుకనే నీ మోసములో నీవు చిక్కుబడియున్నావని చెప్పి రాజును శపించాడు. 2 Samuel 16:7, 8.

ఇశ్రాయేలు ప్రజలందరికి మరియు సౌలు కుటుంబమునకు ఇంత చేసిన దావీదు ఈ మాటలవలన ఎంత బాధపడియుంటాడో మీరు ఊహించగలరా? అతడు ఇంకను నరహంతకుడిగా మరియు ద్రోహిగా నిందించబడ్డాడు! దావీదు అనుభవిస్తున్న బాధ మరియు వేదనను నేను ఊహించలేను. మీరు దీనిని చదువుచు, ఇది నా జీవితమువలె ఉన్నది అని మీరు చెప్పుచు ఉండవచ్చును! నేను అన్ని చేసిన తరువాత నేను పొందుకొనునది ఏమనగా చెడు మాటలు మరియు నిందలు. నేను నిశ్చయముగా దీనికి పాత్రుడను కాను!

దావీదు స్థానములో ఎవరు ఉన్నప్పటికి సాధారణముగా షిమీకి వ్యతిరేకముగా కేకలు వేసి పోరాటము చేసేవారు. వారిని వారు సమర్థించుకొనేవారు. వాస్తవమునకు, దావీదు మనుష్యులలో ఒకరు ఈ విధముగా చెప్పుచున్నాడు, ....ఈ చచ్చిన కుక్క నా యేలినవాడవును రాజవునగు నిన్ను శపింపనేల? నీ చిత్తమైతే నేను వానిని చేరబోయి వాని తల ఛేదించి వచ్చెదననెను 2 సమూయేలు 16 : 9. అయితే దావీదు యొక్క ప్రతిస్పందనను చూడుము. దావీదు తన సమస్యలను మరియు సవాళ్లలను దేవునితో సంబంధము పెట్టుచున్నట్లుగా మరల చూస్తున్నాము. అతడు సెలవిచ్చునదేమనగా, నన్ను శపించనివ్వండి. యెహోవా నా శ్రమను లక్ష్యపెట్టునేమో, వాడు పలికిన శాపమునకు బదులుగా యెహోవా నాకు మేలు చేయునేమో. ప్రాథమికముగా, నేను అనుభవిస్తున్న బాధకు ప్రభువు ప్రతిఫలమును నాకు ఇస్తాడు అని దావీదు ప్రకటించుచున్నాడు. 11వ వచనములో దావీదు సెలవిచ్చునదేమనగా - యెహోవా వానికి సెలవిచ్చియున్నాడు గనుక వానిని శపింపనియ్యుడి, వేరే విధముగా చెప్పాలంటే, ఇది సంభవించునట్లు దేవుడు దీనిని అనుమతించాడు. మనము ఇటువంటి నిశ్చయతను కలిగియుండాలి. ప్రభువు అనుమతించకపోతే, నా జీవితములో ఏదియు సంభవింపదు మరియు ప్రభువు అనుమతించినట్లయితే, అది ఖచ్చితముగా ముగింపులో ఆశీర్వాదమును కలిగియుంటుంది.

ప్రియమైన స్నేహితులారా, మన ప్రభువు కూడ తన యుద్ధములను ఎన్నుకొనవలసియుండెను. ఆయన ప్రశ్నించబడినప్పుడు, బైబిల్ సెలవిచ్చునదేమనగా- యేసుక్రీస్తు ఒక సమయములో తప్ప నిశ్శబ్ధముగా ఉన్నాడు. అదే విధముగా, మనము కూడ నిశ్శబ్ధముగా ఉండుట నేర్చుకోవాలి మరియు దేవుడే మన యుద్ధములను చేయుటకు అనుమతించాలి. మన యుద్ధములను ఎన్నుకొనుటకు ప్రభువు మనకు కృపను అనుగ్రహించునుగాక. దేవుడు దేవుడుగా ఉండనిమ్ము!

*******


## అత్యవసరము

మా నెహెమ్యా బైబిల్ కళాశాలలకొరకు మేము దాదాపు 1,000 హిందీ క్రైస్తవ పుస్తకములను అక్కఱ కలిగియున్నాము. వేదాంతపరమైన హిందీ పుస్తకములను సంపాదించుకొను మార్గము ఏదైనా ఉన్నట్లయితే దయచేసి మాకు తెలియజేయుము.

- పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్
సంపాదకుడు
+ 91- 98412 71858

## గ్రంథాలయ పుస్తకములు కావలయును

మేము తమిళము, ఆంగ్ల మరియు హిందీ పుస్తకములను సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల మరియు నెహెమ్యా బైబిల్ కళాశాలలో ఉన్న గ్రంథాలయముల కొరకు అక్కఱ కలిగియున్నాము. మీయొద్ద పాత లేక నూతన పుస్తకములు సరియైన స్థితిలో ఉన్నట్లయితే మరియు మీరు మాకు ఇచ్చుటకు ఇష్టముగా ఉన్నట్లయితే, దయచేసి మమ్ములను సంప్రదించుము.

- పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్
సంపాదకుడు
+ 91- 98412 71858

RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/21-23 WPP.No.TN/PMG(CCR)/WPP-217/21-23

## Echo of His Call

**యూట్యూబ్**

**దయచేసి సబ్‌స్క్రైబ్ చేయుము**

మీకు సమయము దొరికినప్పుడు మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ చానల్‌ను చూచి సబ్‌స్క్రైబ్ చేయుము.

కృతజ్ఞతలు

- సంపాదకుడు.

## OUR BANK DETAILS:

### 1. Bank : State Bank of India

Branch : Triplicane, Chennai-5
Name : S. Sam Selva Raj
A/C No. : 1023 2934 679
IFSC : SBIN 00 00 249
SWIFT CODE : SBI NIN BB 455

### 2. Bank : ICICI Bank

Branch : Anna Salai, Chennai-6
Name : Echo of His Call
A/C No. : 6038 0502 2319
IFSC : ICIC 000 6038

### 3. Bank : State Bank of India

(This Account is for Tax Exemption for Indians only )

Branch : Triplicane, Chennai-5
Name : Echo of His Call Educational Trust
A/C No. : 1023 2923 805
IFSC : SBIN 00 00 249

Google Pay: 98410 71858
PayPal : SAM SELVA RAJ
*****
E.mail : sam@echoofhiscall.org

## ప్రతిధ్వనించు పిలుపు

16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.

**సంవత్సరపుకాలపు చందా : రూ|| 100/-　　జీవితకాలపు చందా : రూ|| 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.com

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

Regd. with the RNI under No . 63655/95
Licenced to post without pre-payment
Postal Regn. No. TN/CH (C) /193/21-23
Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/21-23
Date of Publication: First week of every month
Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS / 1 Patrika Channel"
on 6th NOVEMBER, 2023
If un-delivered please return to:
ECHO OF HIS CALL (TELUGU)
P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.
Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by S. Sam Selva Raj from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by S. Sam Selva Raj at Echo of His Call Printers, New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: S. Sam Selva Raj.